PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శుక్రవారం 05-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 94 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## ఆ 32వేల మంది ప్రైమరీ టీచర్ల నియామకాలు చెల్లుతాయ్..!



పశ్చిమ బెంగాల్ లో ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో కలకత్తా హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసుతో ముడిపడి ఉన్న 32వేల ప్రైమరీ టీచర్ల నియామకాలు రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. తొమ్మిదేళ్లుగా సర్వీసులో ఉన్న వారిని ఇప్పుడు తొలగిస్తే.. వారి కుటుంబాలపై ప్రతికూల ప్రభావం పడొచ్చని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సింగిల్ బెంచ్ రద్దు చేసిన.. ఆ 32వేలమంది ప్రైమరీ టీచర్ల నియామకాలు చెల్లుతాయని పేర్కొంది.

32వేల ప్రైమరీ టీచర్ల నియామకాల విషయంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు బెంగాల్ విద్యా మంత్రి బ్రత్య బసు పేర్కొన్నారు. 32వేల మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఉద్యోగాలు పూర్తిగా సురక్షితంగా ఉన్నాయని పేర్కొంటూ.. పేజి 2లో

# బెంగాల్‌లో ఎస్ఐఆర్..

## మోదీ కీలక వ్యాఖ్యలు

- పశ్చిమబెంగాల్‌లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూడాలని ప్రధాని మోదీ బెంగాల్ బీజేపీ ఎంపీలకు సూచించారు.
- అర్హులైన ఓటర్లను చేర్చడం, అనర్హులను తొలగించడమే SIR ముఖ్య ఉద్దేశమని క్షేత్రస్థాయికి తెలియజేయాలని ఆదేశించారు.
- 2026 అసెంబ్లీ ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని, అలాగే విపక్షాల (టీఎంసీ, మమతా బెనర్జీ) ట్రాప్‌లో చిక్కవద్దని ఎంపీలకు హితబోధ చేశారు.
- 2011లో 3గా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేల సంఖ్య 2021కి 65కు పెరిగిందని గుర్తు చేశారు.



ఇంటర్నెట్‌డెస్క్: పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. పేజి 2లో

## ఆ గర్భిణిని వెనక్కి తీసుకొస్తాం: సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం



ఇటీవల భారత్ నుంచి బంగ్లాదేశ్‌కు బహిష్కరించిన సునాలీ ఖాతున్ అనే మహిళ ను తిరిగి దేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. గర్భిణిగా ఉన్న ఓ మహిళ విషయంలో మానవత్వాన్ని చూపాలని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో ఈ చర్యలు తీసుకుంది. అసలేమయ్యిందంటే? బంగ్లాదేశ్‌కు చెందిన వారిని తిరిగి స్వదేశానికి పంపించే క్రమంలో.. భారత పౌరసత్వానికి సంబంధించి సరైన పత్రాలు లేవనే కారణంతో ఈ ఏడాది ప్రారంభంలో దిల్లీకి చెందిన సునాలీ ఖాతున్ అనే గర్భిణిని, ఆమె ఎనిమిదేళ్ల కుమారుడు సబీర్ సహా ఆరుగురిని అధికారులు దేశం నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. ఆమె భారత పౌరురాలేనని.. గతంలో జరిగిన ఓ అగ్ని ప్రమాదంలో వారి జనన ధ్రువీకరణ పత్రాలు కాలిపోయాయని భారతీయ పౌరుడైన ఆమె తండ్రి కలకత్తా హైకోర్టును ఆశ్రయించారు. పేజి 2లో

## రాజధానిలో 30 శాతం పచ్చదనం, నీలం



- 'బ్లూ అండ్ గ్రీన్' అమరావతి నిర్మాణం
- జనవరి నెలాఖరు నుంచి బ్యూటిఫికేషన్ పనులు
- ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, స్మార్ట్ ఇండస్ట్రీస్ కోసం భూమి సేకరిస్తాం
- రైతుల సమస్యల పరిష్కారానికి సీఆర్డీఏలో ప్రత్యేక సెల్

2 లో

## 'స్థానిక' ఎన్నికల తర్వాతే భూధార్ కార్డుల పంపిణీ : మంత్రి పొంగులేటి



2 లో

# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

**రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్**
**భట్టితో కలసి ఆహ్వానించిన సిఎం రేవంత్**
**దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం**





దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు.

వివరాలు 2 లో..

# గ్రామస్థాయిలో ఐదుగురితో జనసేన కమిటీలు: పవన్

అమరావతి: పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన నేతలు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. తమ ప్రాంత అభివృద్ధి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకెళ్దామని పవన్ దిశానిర్దేశం చేశారు. జనసేన కమిటీల నిర్మాణంలో భాగంగా గ్రామస్థాయిలో ఐదుగురితో కమిటీని నియమించాలని.. గ్రామాభివృద్ధిలో వారు భాగమయ్యేలా చేద్దామన్నారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు ఐదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేటెడ్ పదవులపైనా పవన్ సమీక్షించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు జనసేన పొందిన పదవుల వివరాలను పవన్ పరిశీలించారు. మిగిలిన పదవుల భర్తీపై ఆయన పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకెళ్లడంతో పాటు పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలు అందించే దిశగా ప్రయాణిస్తున్నామని చెప్పారు. పేజి 2లో



## క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే తెలంగాణ హిల్ట్ పాలసీ: కిషన్‌రెడ్డి



దిల్లీ: క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. పేజి 2లో

## కేటీఆర్‌ది రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి కాదు: జగ్గారెడ్డి



2 లో

## తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం


**మొదటి పేజీ తరువాయి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్‌ఆర్‌ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని

మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.

## ఫ్యాన్సీ నంబర్‌కు రూ.కోటికిపైగా వేలం పాడాడు.. తీరా..!




హరియాణాలో ఇటీవల ఓ ఫ్యాన్సీ వాహన నంబర్ కోసం ఆన్‌లైన్‌లో వేలం నిర్వహిస్తే.. ఏకంగా రూ.1.17 కోట్లు పలికింది. దీంతో ఇది దేశంలోనే అత్యంత ఖరీదైన నంబర్‌గా వార్తల్లోకెక్కింది. అయితే.. ఆ నంబర్ దక్కించుకున్న వ్యక్తి మాత్రం గడువులోపు ఆ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమయ్యాడు. దీంతో.. అసలు ఆ వ్యక్తి ఆదాయమెంత? అంత డబ్బు కట్టే స్తోమత ఉందా? అనే వివరాలు ఆరా తీయాలంటూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి అనిత్ విజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

వాహనాలకు ఫ్యాన్సీ నంబర్ల కోసం హరియాణా రవాణాశాఖ వారానికోసారి ఆన్‌లైన్ వేలం నిర్వహిస్తుంది. ఇటీవల '%ఎ=88దీ%8888' రిజిస్ట్రేషన్ నంబర్ కోసం అత్యధికంగా 45 మంది వాహనదారులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రారంభ ధరను రూ.50 వేలుగా నిర్ణయించారు. చివరకు హిసార్‌కు చెందిన ఓ వ్యక్తి రూ. 1.17 కోట్లకు దక్కించుకున్నాడు. ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు రూ.వెయ్యి, సెక్యూరిటీ డిపాజిట్‌గా రూ.10 వేలు చెల్లించాడు. రూ.1.17 కోట్లు కట్టేందుకు సోమవారం వరకు గడువు ఉండగా.. ముందుకు రాలేదు. దీంతో మంత్రి అనిల్ విజ్ ఈ వ్యవహారంపై దృష్టి సారించారు.

"ఆ వ్యక్తి వాస్తవ ఆదాయం, ఆస్తులను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించాను. రూ.1.17 కోట్లు వేలం పాడేందుకు ఆ వ్యక్తికి నిజంగా అంత ఆర్థిక స్తోమత ఉందా? అనేది నిర్ధరించాల్సి ఉంది. వేలం ప్రక్రియను కొంతమంది బాధ్యతగా కాకుండా.. తేలికగా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో ఈ తరహా వ్యవహారాలను నివారించేందుకు సమగ్ర దర్యాప్తు కోసం ఆదాయపు పన్ను శాఖకు రాతపూర్వక విజ్ఞప్తి పంపుతాం" అని మంత్రి తెలిపారు. ఆ నంబర్‌ను మరోసారి వేలం వేయనున్నట్లు సమాచారం.

## క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే తెలంగాణ హిల్ట్ పాలసీ: కిషన్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు.

## కేటీఆర్‌ది రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి కాదు: జగ్గారెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు లేదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం రాజకీయం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. "విలువలు లేని రాజకీయాలు మంచిది కాదు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి ఇంకోసారి మాట్లాడొద్దు. కాంగ్రెస్ జాతీయ పార్టీ.. భారత రాష్ట్ర సమితి ప్రాంతీయ పార్టీ. కేటీఆర్.. ఇక్కడ రాజకీయం చేయి.. సీఎం, పీసీసీ చీఫ్, మేమంతా సిద్ధం. రాహుల్ గాంధీని విమర్శిస్తే విడిచిపెట్టను"అని జగ్గారెడ్డి అన్నారు.

## 'స్థానిక' ఎన్నికల తర్వాతే భూధార్ కార్డుల పంపిణీ : మంత్రి పొంగులేటి

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపరమైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు.

# వ్యవసాయం లాభసాటిగా మారేందుకు కూటమి పంచసూత్రాలు

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పంచసూత్ర ప్రణాళికతో ముందుకెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ పంచసూత్రాలపై అవగాహన కల్పించేందుకే 'రైతన్నా...మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు.

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో జరిగిన రైతన్నా...మీ కోసం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించి, వ్యవసాయ యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. అంతకుముందు అక్కడి రైతులు సాగు చేస్తున్న అంతర పంటలను పరిశీలించి, మేలు సాగు విధానాలు పాటిస్తున్న రైతులకు సీఎం సన్మానం చేశారు.అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'వ్యవసాయమే మన బలం. రాష్ట్రంలో 62 శాతం మంది వ్యవసాయ, అనుబంధ రంగాలపైన ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే సాగును లాభసాటి చేసేందుకు మొదటి రోజు నుంచి ప్రయత్నిస్తున్నామని' తెలిపారు.

**వ్యవసాయ, అనుబంధ రంగాలపై దృష్టి**



మన రాష్ట్ర జీఎస్‌డీపీలో వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా 34 శాతం ఉందని, రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైనా దృష్టి పెట్టాలని సీఎం కోరారు. భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదని, రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారలో కలుపుతామని, పెన్నాకూ తీసుకెళతామని తెలిపారు. ఈ ఏడాది కృష్ణా, గోదావరి నుంచి వృథాగా సముద్రంలోకి పోతున్న నీటిని అనుసంధానం చేసి, ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని తెలిపారు. భూమినే జలాశయంగా చేసి భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదన్నారు. రాష్ట్రమంతటా డిసెంబర్ 1 నాటికి 6.8 మీటర్ల భూగర్భ జలాలు రాగా, తూర్పుగోదావరి జిల్లాలో 18 మీటర్లు ఉన్నాయని, దీనికి ఇక్కడున్న భూమే కారణమన్నారు.

**డిమాండ్ ఉన్న పంటలతో లాభం**

రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని, వినూత్న పద్ధతుల్లో విభిన్న పంటలు పండించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏ పంటలకు డిమాండ్ ఉంది, ఎక్కడ మార్కెట్ ఉంది, సాగులో కొత్త పద్ధతులు ఏంటి అనే వాటిపై రైతులకు అవగాహన రావాలన్నారు. వ్యవసాయ రంగాన్ని రీ-ఓరియేంటేషన్ చేస్తామని, యూనివర్సిటీల్లో చేస్తున్న పరిశోధనలు రైతులకు ఉపయోగకరంగా ఉండాలని తెలిపారు. అంతర పంటలు వేసిన రైతులకు లాభాలు వస్తున్నాయని, చిత్తూరు జిల్లాలో కొందరు రైతులు మామిడి పండ్లకు కవర్ పెట్టి జాగ్రత్తలు తీసుకోవడంతో మంచి లాభాలు పొందారని సీఎం ఉదాహరణగా తెలిపారు.

**ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం**

టెక్నాలజీ వినియోగంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుందని, ఒక పంట వరి వేసినప్పటికీ మరో పంటగా హార్టికల్చర్‌కు వెళితే ఆదాయం పెరుగుతుందని సీఎం చెప్పారు. ప్రకృతి సేద్యంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, రైస్ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, కాబట్టి వరితో పాటు ఇతర పంటలపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తున్నామని, సీమలో 18 రకాల పంటలు, పండ్లు పండుతున్నాయని తెలిపారు.

**గత పాలనలో విధ్వంసం**

గడిచిన ఐదేళ్లలో పాలన ఎలా ఉందో



చూశామని, జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను సర్వనాశనం చేశారని, ఖజానా ఖాళీ చేశారని, కనీసం అప్పు దొరకని పరిస్థితి తీసుకొచ్చారని ముఖ్యమంత్రి ఆరోపించారు. అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పలికారని, కూటమిపై నమ్మకంతో అద్భుత విజయం అందించారని తెలిపారు. అన్నింటినీ సరిచేసుకుంటూ వస్తున్నామని, సూపర్ సిక్స్‌తో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని చెప్పారు.

**ప్రజా సంక్షేమం, అభివృద్ధి**

కరెంటు చార్జీలు పెంచబోమనే మాటకు కట్టుబడి ఉన్నామని సీఎం పునరుద్ఘాటించారు. తల్లికి వందనం కింద

## ఆ 32వేల మంది ప్రైమరీ టీచర్ల నియామకాలు చెల్లుతాయ్..!

**మొదటి పేజీ తరువాయి**

టీచర్లకు, ప్రాథమిక విద్యా మండలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఏమిటీ కేసు?

2014 ఉపాధ్యాయ అర్హత పరీక్ష తర్వాత నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని పేర్కొంటూ జస్టిస్ గంగోపాధ్యాయ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ 2023లో 32వేల మంది ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేసింది. ఆ స్థానాలకు మూడు నెలల్లోపు కొత్త నియామక ప్రక్రియను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం కేసును విచారించిన జస్టిస్ సుబ్రతా, జస్టిస్ సుప్రతిమ్ భట్టాచార్యలతో కూడిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఉత్తర్వుపై స్టే విధించింది. కొత్త నియామక ప్రక్రియను పూర్తి చేయడానికి రాష్ట్రానికి ఆరు నెలల అనుమతి ఇచ్చింది.

ఈ స్టేకు వ్యతిరేకంగా రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో కేసు తుది విచారణ కోసం హైకోర్టుకు తిరిగి పంపింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఆ టీచర్ల నియామకాలు చెల్లుతాయని తీర్పునిచ్చింది. వచ్చే ఏడాది జరగనున్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వెలువడిన ఈ తీర్పు.. విద్యా రంగంలో అవినీతి కుంభకోణాలపై విమర్శలను ఎదుర్కొన్న అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు కొంతమేరకు ఉపశమనం కలిగించింది.

## ఆ గర్భిణిని వెనక్కి తీసుకొస్తాం: సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం

**మొదటి పేజీ తరువాయి**

దీనిపై దర్యాప్తు చేసిన హైకోర్టు బంగ్లాదేశ్‌కు పంపించివేసిన ఆరుగురిని తిరిగి తీసుకురావాలని, వారి భారత పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి పూర్తి అవకాశం ఇవ్వాలని సెప్టెంబర్ 26న కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**అది డెత్ వారెంటే: సోనియాగాంధీ తీవ్ర వ్యాఖ్యలు**

వాటిని సవాలు చేస్తూ.. కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఇటువంటి కేసుల్లో సాంకేతిక అంశాలు కాకుండా మానవత్వంతో చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. సునాలీ తండ్రి భారతీయుడు అయినప్పుడు సునాలీ, ఆమె కుమారుడు కూడా భారతీయులే అవుతారని ధర్మాసనం పేర్కొంది. ఆమె బహిష్కరణ విషయంపై క్షుణ్ణంగా విచారణ జరపాలని అధికారులను ఆదేశించింది. సునాలీ ఖాతున్‌కు అత్యవసర వైద్యసహాయం అవసరం ఉన్నందున మొదట ఆమెను, ఆమె కుమారుడిని భారత్‌కు తీసుకురావాలని ఇటీవల కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో సునాలీ ఖాతున్‌ను దేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. కేంద్రం ఇచ్చిన హామీని నమోదు చేస్తూ.. ప్రసవానికి సంబంధించిన అన్ని వైద్య సదుపాయాలను ఉచితంగా అందించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆమెతో పాటు బహిష్కరించిన మరో నలుగురు వ్యక్తులను కూడా విచారించాలని.. వారి భారత పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి అవకాశం ఇవ్వాలని సూచించింది.

## గ్రామస్థాయిలో ఐదుగురితో జనసేన కమిటీలు: పవన్

**మొదటి పేజీ తరువాయి**

పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలని పవన్ స్పష్టం చేశారు. ఈ విభాగంలో 11 మంది వరకూ సభ్యులను నియమించాలని నిర్ణయించారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలన్నారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో



తప్పనిసరిగా ఒకరు, గరిష్ఠంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలని చెప్పారు. 11మంది సభ్యులు ఉండే కమిటీలో ముగ్గురు వీర మహిళలకు స్థానం కల్పించాలని పవన్ నిర్దేశించారు.

## బెంగాల్‌లో ఎస్ఐఆర్..

**మొదటి పేజీ తరువాయి**

ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ (%ాపీ వీశీఎఱ%) సూచించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండా.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని బెంగాల్ భాజపా ఎంపీలకు హితబోధ చేశారు. అంతేగాకుండా ఆ రాష్ట్రంలో భాజపా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది.

'సర్' నిర్వహణకు ఈసీ కారణాలు సాకులే

ఇదిలాఉంటే.. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. "మీరు నన్ను లక్ష్యంగా చేసుకుని బెంగాల్‌లో రాజకీయంగా దెబ్బకొట్టాలని చూస్తే... దేశవ్యాప్తంగా మీ పార్టీ పునాదులను కదిలిస్తా. గాయపడిన పులి మరింత ప్రమాదకరమైనది" అని భాజపాపై ధ్వజమెత్తారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా బయటకు వచ్చిన తర్వాత.. ఈసీ, భాజపా సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. ఈ ఎస్ఐఆర్‌ను ఈ ప్రక్రియను రెండు, మూడేళ్లపాటు నిర్వహిస్తే సహకరిస్తామని చెప్పారు.

## రాజధానిలో 30 శాతం పచ్చదనం, నీలం

**మొదటి పేజీ తరువాయి**

అమ్యూజ్‌మెంట్ పార్కులు, ఎకో రిసార్ట్స్, మ్యూజికల్ ఫౌంటెయిన్స్, స్నో వరల్డ్.. ఇలా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా రాజధాని అమరావతిలో ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధానిలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ (పచ్చదనం, నీలం) ఉండేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

రాజధానిలో జరుగుతున్న నిర్మాణాలు, రోడ్ల పనులతో పాటే పచ్చదనం అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. 217 చదరపు కిలోమీటర్ల మాస్టర్ ప్లాన్‌లో బ్లూ అండ్ గ్రీన్ కు 30 శాతం కేటాయించామన్నారు. ట్రంక్ రోడ్లు, ఎల్పీఎస్ జోన్లలో రోడ్లకు ఇరువైపులా, డివైడర్ మధ్య, రిజర్వాయర్ల చుట్టూ పచ్చదనం పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఇందులో 34 ట్రంక్ రోడ్లకు ఇరువైపులా 640 కిలోమీటర్ల మేర, అలాగే సెంట్రల్ డివైడర్ ల మీద 450 కిలోమీటర్ల మేర బ్యుటిఫికేషన్ పనులు చేపడతామన్నారు.

పార్కులు, అమ్యూజ్‌మెంట్ ఏర్పాట్లు

శాకమూరులో 190 ఎకరాల్లో, మల్కాపురం వద్ద 21 ఎకరాల్లో పబ్లిక్ రిక్రియేషన్ పార్కులు, కురగల్లు వద్ద 200 ఎకరాల్లో బయో డైవర్సిటీ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రిజర్వాయర్లలో బోటింగ్ డెక్, మ్యూజికల్ ఫౌంటెయిన్, అడ్వెంచర్ పార్కులో స్నో వరల్డ్ వంటివి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పనులన్నీ జనవరి నెలాఖరు నుంచి ప్రారంభిస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

రైతుల ప్లాట్ల రిజిస్ట్రేషన్లు, భూసేకరణ

రాజధానికి భూములిచ్చి ప్లాట్లు పొందిన రైతులను వెంటనే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని ఫోన్ ల ద్వారా సమాచారం ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. మొత్తం 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్లు కేటాయించగా ఇంకా కొద్ది మందికి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు. రాజధాని గ్రామాల్లో మౌళిక వసతుల కల్పన కోసం 900 కోట్లతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. రాజధానిలో రెండో దశ ల్యాండ్ పూలింగ్‌లో 16666 ఎకరాల మేర సమీకరణకు జీవో జారీ అయిందని, అయితే ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, స్మార్ట్ ఇండస్ట్రీస్ కోసం మరికొంత భూమి అవసరం అవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ పూలింగ్ పై రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించేలా సీఆర్డీఏ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

# బిజ్వారం సర్పంచ్ అభ్యర్థిగా రికార్డ్ సృష్టించిన సీనియర్ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డి సతీమణి వై.శైలజా రెడ్డి

**- ఎలాంటి వేలం పాట లేకుండా ఐక్యమత్యంతో సర్పంచ్ గా**

**- ఎన్నుకున్న బిజ్వారం గ్రామ ప్రజలు**

**- బిజ్వారం గ్రామ ప్రజల ఐక్యమత్యం - తెలుగు రాష్ట్రాలకే ఆదర్శం**



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా సీనియర్ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డి సతీమణి వై.శైలజారెడ్డి ని సర్పంచ్ గా బిజ్వారం గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకొని రికార్డ్ సృష్టించి తెలుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారు.ఇప్పటివరకు సర్పంచ్ అభ్యర్థి వై.శైలజా రెడ్డి నుండి ఎలాంటి వేలంపాట లేకుండా,డబ్బుని,మందు ని పంచనివ్వకుండా ఐక్యమత్యంతో వై.శైలజా రెడ్డిని సర్పంచ్ గా ఎన్నుకొని ఆదర్శంగా నిలిచారు బిజ్వారం గ్రామ ప్రజలు.గ్రామ ప్రజల ఐకమత్యానికి మరెన్నో గ్రామాల ప్రజలు ఫిదా అవుతూ శభాష్ అనిపించుకుంటున్నారు. ఇదంతా కూడా సీనియర్ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డి సతీమణి శైలజా రెడ్డి మంచితనానికి మానవత హృద యాన్ని గుర్తించి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. అదేవిధంగా బిజ్వారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుపుతారనే నమ్మకం ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ వై.శైలజా రెడ్డి మాట్లాడుతూ....ఎలాంటి వేలంపాట లేకుండా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న బిజ్వారం గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు. బిజ్వారం గ్రామ ప్రజలు మాపై పెంచుకున్న నమ్మకానికి వమ్ము చేయకుండా చేయకుండా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలు గా కృషి చేస్తామని తెలిపారు.

# ట్రస్మా జిల్లా కోశాధికారిగా రామాంజనేయులు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ మేరకు గురువారం సిద్దిపేటలో జరిగిన సర్వసభ్య సమావేశంలో.. 2025-26 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ట్రస్మా అధ్యక్షులుగా ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా గోపు ఇన్నారెడ్డిని ఎన్నుకోగా చేర్యాల పట్టణానికి చెందిన తౌట రామాంజనేయులు ను కోశాధికారిగా ఎన్నుకున్నారు అలానే వర్కింగ్ ప్రెసిడెంట్ గా కదిరే రవి, జిల్లా స్పోక్స్ పర్సన్ గా రేపాక భాస్కర్ రెడ్డి లు ఎన్నికయ్యారు. అనంతరం వారంతా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ట్రేస్మా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ట్రెజరర్ పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, ఎలక్షన్ కమిషన్ ఆఫీసర్ కొమురయ్య, పాత జిల్లా కమిటీ, సిద్దిపేట జిల్లాలో గల అన్ని మండలాల రెస్పాండెంట్స్ తో పాటు వివిధ జిల్లాల నుంచి హాజరైన పాఠశాలల కరస్పాండెంట్లు.. నూతన కార్యవర్గసభ్యులను అభినందించి ఘనంగా సత్కరించారు. తమ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దళిత జర్నలిస్టుల ఫోరమ్11 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి.

**దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాషాపోగు జాన్. దళితులపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక చట్టం అమలు చేయాలి.అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షలు దళిత జర్నలిస్టులకు అందజేయాలి.**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తెలంగాణ 09 డిసెంబర్ దళిత జర్నలిస్టు ఫోరమ్ 11 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాషాపోగు జాన్ ఆదేశాల మేరకు దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టుల ఫోరమ్ 11 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని . ఈ సందర్భంగా కేకులు కట్ చేసి అంగరంగ వైభవంగా సంబరాలు నిర్వహించలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్న దళిత నాయకులను నాయకురాళ్లను పలువురిని దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో సన్మానించాలని వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ అన్నరు. దళిత జర్నలిస్టు ఫోరం ద్వారా దళిత జర్నలిస్టుల సమస్యల కొరకు గత 11 సంవత్సరములుగా అలుపెరుగని పోరాటం చేస్తూ దళిత జర్నలిస్టులను చైతన్యం పరుస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు రాష్ట నాయకులు . దళితులు అంటేనే చులకనగా చూసే ఈ సమాజంలో దళిత జర్నలిస్టు సమస్యలను నిరంతరం పోరాటం చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ సెక్రటరీ డేవిడ్ రాష్ట్రప్రభుత్వం దృష్టికి అనేక సమస్యలు తీసుకెళ్లడం జరిగింది. దళిత జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక చట్టం అమలు చేయాలని దళిత బంధు లాగా అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షలు దళిత జర్నలిస్టులకు మొదటి విడతగా అందజేయాలని. డబల్ బెడ్ రూములు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్టులకు మొదటి విడుతలో అందజేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# ఎంపీడీఓ చేతుల మీదిగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణి





చందుర్థి, డిసెంబర్ 4,మేకార్తి ప్రతినిధి:

ప్రాథమికోన్నత పాఠశాల రామన్నపేటలో విద్యార్థులకు టీషర్ట్స్, ప్యాంట్స్ ఐడి కార్డులు బెల్టులను మండల అభివృద్ధి అధికారి రాధా చేతుల మీదుగా పిల్లలకు అందించడం జరిగినది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటల్లో కూడా నైపుణ్యం చూపాలని శరీర ధారుడ్యాన్ని పెంపొందించుకొనుటకు ఆటలు ఎంతో మేలు చేస్తాయని అన్నారు అన్ని అంశాల్లో ముందుంటేనే జీవితంలో ఎదగగలమని అన్నారు అదేవిదంగా మా పాఠశాలకు ఇంకా మౌళిక వసతులు అవసరం ఉన్నాయి కాబట్టి వాటి కొసం గ్రామ యువత ముందుకు వచ్చి అవసరాలు తీర్చాలని అన్నారు ఈ కార్యక్రమంలో రామన్నపేట సెక్రటరీ వి.ప్రభాకర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆదిలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు బి.సరస్వతి మూడపల్లి సిఆర్పి వినయ్ కుమార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేల చర్యలు





**- గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ సెంటర్స్,చెక్ పోస్టులు ఆకస్మిక తనిఖీ**

**- ఎల్లారెడ్డిపేట,ముస్తాబద్ మండలాలలో పలు నామినేషన్ సెంటర్స్ తోపాటుగా పెద్దమ్మ,వెంకట్రావుపల్లి చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా ఎల్లారెడ్డిపేట , ముస్తాబద్ మండలలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్స్ తో పాటుగా పెద్దమ్మ ,వెంకట్రావుపల్లి చెక్ పోస్ట్లను ఆకస్మికంగా తనిఖీ చేసి విధుల్లో ఉన్న సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలకు ,వార్డులకు మూడవ విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని , నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందన్నారు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ కొనసాగిస్తు అక్రమ మద్యం,డబ్బు రవాణాలను అడ్డుకునేందుకు ప్రతీ వాహనాన్ని చెక్‌పోస్టుల వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు.ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీసు యంత్రంగం పకడ్బందీ చర్యలు చేపడుతుందని,దీనిలో భాగంగా పోలీస్ సిబ్బంది గ్రామాలను తరచూ సందర్శిస్తూ ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నమని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లగించిన వారిపై ఇప్పటికే ఒక కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి బెల్ట్‌షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించగా, 20 కేసుల్లో 209 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 158 కేసుల్లో 657 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.ఎస్పీ గారి వెంట సి.ఐ లు శ్రీనివాస్, మొగిలి,ఎస్.ఐ లు గణేష్, అనిల్ సిబ్బంది ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ పరిశీలన



మేకార్తి దినపత్రిక , డిసెంబర్ 04 వేములవాడ అర్బన్/ బోయినపల్లి,

వేములవాడ అర్బన్ మండలం అనుపురం, బోయినపల్లి మండలం మానువాడలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.కార్యక్రమంలో బోయినపల్లి తహసీల్దార్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి దురుసుగా ప్రవర్తించిన వ్యక్తి రిమాండ్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




బరిగేల కళ్యాణ్ అను వ్యక్తి గుండారం గ్రామంలో తన బంధువల బర్త్ డే పార్టీకి వెళ్ళి అక్కడ మద్యం సేవించి గుండారం నుండి సిద్దిపేటకు వస్తు శనిగరం స్టేజి వద్ద మద్యం మత్తులో రోడ్డు పైకి వస్తుండగా కరీంనగర్ వైపు నుండి వస్తున్న మంచిర్యాల డిపో ఆర్.టి.సి బస్సు తన ప్రక్కన నుండి వెళ్ళిందని కోపంతో బస్సును ఓవర్ టెక్ చేసి బస్సు ముందు తన బైక్ ను అటు, ఇటు త్రిప్పుతూ ముందుకు వెళ్ళనీయకుండా అడ్డుపడుతూ ముందుగా వచ్చి పొన్నాల గ్రామ శివారులో ఫేమస్ హెూటల్ వద్ద తన బైక్ ను అడ్డుపెట్టి బస్సును అపినాడని, బస్సు డ్రైవర్ ను, ప్రయాణికులము తిడుతున్నాడని సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కి సమాచారం ఇవ్వడంతో , వెంటానే ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సిబ్బందితో అక్కడకు వెళ్ళి అట్టి వ్యక్తిని విచారిస్తున్న క్రమంలో మిమ్మల్ని ఎవరు పిలిచినారని అరుస్తు, విధులకు ఆటంకపరస్తూ తిట్టినాడు. అట్టి వ్యక్తికి డ్రంకన్ డ్రైవ్ టెస్ట్ చేయగా మద్యం సేవించినట్లు గుర్తించి ఆర్.టి.సి డ్రైవర్ కోట నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగినది. నిందితుని అరెస్ట్ చేసి అతని యొక్క మోటార్ సైకిల్, డ్రైవింగ్ లైసెన్స్ సీజ్ చేసి రిమాండ్ కు పంపించడమైనది.

# ఎంపీడీఓ కార్యాలయాలు తనిఖీ. చేసిన జిల్లా వ్యయ పరిశీలకులు

మేకార్తి దినపత్రిక, బోయినపల్లి/ డిసెంబర్ - 04 ఇల్లంతకుంట, ప్రతినిధి ఎల్ రాజు



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పలు ఎంపీడీఓ కార్యాలయాలను ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. బోయినపల్లి, ఇల్లంతకుంట ఎంపీడీఓ కార్యాలయాలను పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: సైబర్ ఎస్ఐ జునైద్.

## వ్యక్తిగత సమాచారం సామాజిక మాధ్యమాల ద్వారా ఇతరులతో పంచుకోవద్దు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 04 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి






తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపట్టిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అవగాహన కార్యక్రమం భాగంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎస్.ఐ జునైద్ మాట్లాడుతూ....సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే అవగాహన తప్పని సరి అని డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని అనుమానాస్పద లింకులు, %ఆూ%లు, బ్యాంక్ వివరాలు పంచుకోవద్దు అని సూచించారు.ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచార%శీ%, మరియు ఫోటోలను ఇతరులతో పంచుకోకూడదు అని సూచించారు. ప్రస్తుత కాలంలో వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి అని ఏదైనా మోసం జరిగిన వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి" అని సూచించారు.ఈ యెక్క కార్యక్రమ%శీ% లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు తమ ఇంట్లో వాళ్ళకు అవగాహన కల్పించాల్సి ఉంటుందని ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలని అన్నారు.

# మాజీ సీఎం రోశయ్య వర్ధంతి

## నివాళులు అర్పించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

మేకార్తి దినపత్రిక నా డిసెంబర్ 04 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య వర్ధంతిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో జిల్లా యువజన అండ్ క్రీడల శాఖ అధికారి రాందాస్, ఏవో రాంరెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ తనిఖీ వాహనా లలు లారీ ట్రాక్టర్ సీజ్ చేసిన ఎం వి ఐ వంశీధర్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 04 ఇల్లంతకుంట మండల రిపోర్టర్ ఎల్ రాజు




ఇల్లంతకుంటలో రవాణా శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు

ఇల్లంతకుంట : మండలంలోని పలు గ్రామాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీలు చేశారు. తనిఖీలలో లారీ, ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎం వి ఐ వంశీధర్ తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను రోడ్లపై తిప్పరాదని సూచించారు. తనిఖీలలో పిసి ప్రశాంత్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# నల్గొండ జిల్లా లోయాదవ్ పైన జరిగిన దాడికి నిరసనగా ప్రెస్ మీట్

## ఈరోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో BC, SC, ST JAC ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా లో మామిడ్ల యాదగిరి యాదవ్ పైన జరిగిన దాడికి నిరసనగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది

మేకార్తి దినపత్రిక నవంబర్ 04 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్



సిద్దిపేట జిల్లా %దీజ% సంక్షేమ సంఘం అధ్యక్షులు కంకటి నవీన్ గౌడ్, దళిత సంఘాల ఐకస రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం, యాదవ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిడ్ల ఐలయ్య యాదవ్, బోయ సంఘం అధ్యక్షులు రాములు, మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నల్గొండ జిల్లా యల్లమ్మగూడెం లో %దీజ% బిడ్డ యాదవ కులస్తుడు యాదగిరి పైన అగ్రవర్ణ కులాల దాడిని కడిస్తున్నాం యల్లమ్మగూడా సర్పంచ్ స్థానానికి జనరల్ మహిళా రిజర్వేషన్ రావడంతో యాదగిరి యాదవ్ తన భార్య నాగలక్ష్మి తో నామినేషన్ వేపించగా సందీప్ రెడ్డి అనే వ్యక్తి అతని అనుచరులతో జనరల్ స్థానంలో బీసీ వి ఎట్లా పోటీ చేస్తావురా రెడ్డి లే పోటీచేయాలి అంటూ అతని పైన దాడిచేసి కిడ్నప్ చేసి హింసకు గురిచేసారు యాదగిరి యాదవ్ కి సందీప్ రెడ్డి మూత్రం తాగిపివ్వడం అంటే చాలా దారుణం 79 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశం లో ఇంకా బహుజనుల పైన కులా వివక్ష చూపుతూ దాడులు జరగడం సిగ్గు చేటు వెంటనే దాడికి పలుపడినా సందీప్ రెడ్డి %డ% గ్యాంగ్ ని వెంటనే అరెస్ట్ చేయాలి అతని నామినేషన్ ని రద్దు చేయాలి అని డిమాండ్ చేసారు ఇది ఒక యాదవ బిడ్డ మీద దాడి కాదు ఇది యావత్ బహుజనుల పైన దాడి గా పరిగనిస్తున్నాం సందీప్ రెడీ ని నగర బైష్కరణ చేయాలి అని వారు డిమాండ్ చేసారు లేని పక్షంలో బీసీలా ఛలో నల్గొండ పిలుపునిస్తాం అని హెచ్చరించారు 42% రిజర్వేషన్ ఎందుకు బీసీ లకి అని రెడీలు కోర్ట్ కి వెళ్లి అడ్డుకున్నారు యల్లమ్మ గూడెం లో జనరల్ స్థానంలో పోటీ చేస్తాం అని నామినేషన్ వేస్తే దాడులు చేసారు ఇలాంటి సంఘటనలు జరగకుండా మా వాట మాకు కావాలి అంటే 42% రిజర్వేషన్ కావాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ దాసరి శ్రీనివాస్ దవ్,నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాద నరేందర్,వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలకుంట మహేందర్, %దీజ% సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రభు గంగపుత్ర, అరెకటిక సంఘం అధ్యక్షులు గజాబింకర్ శ్రీనివాస్, మాచవరం మహేందర్ మున్నూరు కాపు, యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి తెల్లజురి శ్రీనివాస్ యాదవ్ ,%దీజ% సంక్షేమ సంఘం జిల్లా యూవజన అధ్యక్షులు వల్లెపు పవన్ వడ్డెర,%దీజ% సంక్షేమ సంఘం జిల్లా యువజన ఉపాధ్యక్షులు మార్క భార్గవ్ గౌడ్,బెజ్జంకి రాజు ముదిరాజ్,వెంకట్ యాదవ్,రాగారం రాములు యాదవ్, యాదవ్, తదితరులు పాలుగోన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ మా పల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా మాక్ పోలింగ్






మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 04 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

నేడు జడ్పిహెచ్ఎస్ నిమ్మపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జ్ఞానేందర్ బాబు ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ విద్యార్థులతో మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగింది. 100% నిజమైన ఎన్నికల వలె రిటర్నింగ్ ఆఫీసర్లు నోటిఫికేషన్ జారీ చేయడం, ఓటర్ లిస్టులు తయారు చేయడం, నామినేషన్ ప్రక్రియ, ఓటర్ స్లిప్పులు ఓటర్లకు పంచడం, ఎన్నికలలో పోటీ చేయు విద్యార్థులు తమను గెలిపిస్తే ఏమేమి పనులు చేస్తారో? ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేయడం, ఓటు వేయమని అభ్యర్థించడం జరిగింది. రెడ్ హౌస్, గ్రీన్ హౌస్, బ్లూ హౌస్, వైట్ హౌస్ లకు నలుగురు విద్యార్థుల చొప్పున పోటీ చేయగా రెడ్ హౌస్ కు బందెల ప్రీతి, సామల యుగంధర్, వైట్ హౌస్ కు మారుపాక సమజ్ఞ , మహమ్మద్ అబ్దుల్ ఉమర్ , బ్లూ హౌస్ కు దువ్వ శాశ్విత, గౌరె జస్వంత్ , గ్రీన్ హౌస్ కు జనగామ విష్ణు ప్రియ, స్తంభంపల్లి అభిచరణ్ పోటీ చేయగా, రెడ్ హౌస్ సోమల్ల యుగంధర్ బ్లూ హౌస్ నుండి గౌరె జస్వంత్, వైట్ హౌస్ నుండి షేక్ అబ్దుల్ ఉమర్, గ్రీన్ హౌస్ నుండి స్తంభంపల్లి అభిచరణ్, విజయం సాధించారు. రిటర్నింగ్ ఆఫీసర్ గా నల్ల దేవిక,ఆఫీసర్ లు గా హెబసోహన, పోలింగ్ ఆఫీసర్లుగా నల్ల వైశాలి, కమ్మరి శివ నిత్య, మల్యాల లిప్సిక, ప్రిసైడింగ్ ఆఫీసర్గా పూజ శ్రీ, లిప్సిక, దప్పుల మేఘన వ్యవహరించారు. ఈ పాఠశాలలో 143 మంది విద్యార్థులు ఉండగా 135 ఓట్లు పోలవ్వడం విశేషం. అనంతరం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం గల ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యం లో ఎన్నికలు అత్యంత ప్రాముఖ్యమైనవని, ప్రజాస్వామ్యానికి తలమానికమని, ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ఆవశ్యకమని, ప్రజలు ఓటు విలువ తెలుసుకొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే గుండాలకు, లంచగొండులకు, అవినీతిపరులకు, స్వార్థపరులకు ఓటు వేయకుండా నిస్వార్థంగా ప్రజలకు సేవజేసే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలి అన్నారు.ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర ప్రాథమికమైనది, ఎందుకంటే అవి ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకోవడానికి, ప్రభుత్వం తమ ప్రజలకు జవాబుదారీగా ఉండేలా చేయడానికి ఒక మార్గాన్ని అందిస్తాయి. ఎన్నికలు పౌరులకు ప్రభుత్వంలో పాల్గొనే అవకాశాన్ని ఇస్తాయనీ, తద్వారా వివిధ రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థుల నుండి తమ నాయకులను ఎంచుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానేందర్ బాబు మాట్లాడుతూ... ఈ ప్రక్రియ ద్వారా, ప్రభుత్వం ప్రజలచేత నియంత్రించబడుతుంది. ప్రజలు తమ తరపున నిర్ణయాలు తీసుకునే ప్రతినిధులను ఎన్నుకోవడానికి ఎన్నికలు ఒక మార్గం మన్నారు. ఎన్నికలు ప్రభుత్వ అధికారులను ప్రజలకు జవాబుదారీగా ఉండేలా చేస్తాయన్నారు. ఎందుకంటే తమ పనితీరు ఆధారంగా ప్రజలు వారిని తిరిగి ఎన్నుకోవచ్చు లేదా తొలగించవచ్చన్నారు. ఎన్నికలు ప్రజలు ప్రజాస్వామ్యంలో చురుకుగా పాల్గొనడానికి వీలు కల్పిస్తాయన్నారు.అధికార బదిలీ: ఎన్నికల ద్వారా శాంతియుతంగా అధికార బదిలీ జరుగుతుందన్నారు. ఇది రాజకీయ స్థిరత్వానికి దోహదం చేస్తుందన్నారు. ఎన్నికలు ప్రజల అభిప్రాయాలు మరియు ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల జ్ఞానేంధర్ బాబు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, సీనియర్ ఉపాధ్యాయులు దుమాల రమానాథరెడ్డి, ఉపాధ్యాయులు చకినాల భాస్కర్, వికృర్తి హనుమాన్లు గౌడ్, చర్లపల్లి స్వాతి, బీరవెల్లి శ్రీదేవి, పేరికారి సబిత, దాసరి వనిత, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గాలిపల్లి హైస్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక.

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 04 ఇల్లంతకుంట మండల రిపోర్టర్ ఎల్ రాజు

మండలం లోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి 51 వ, తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపకైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల పావని, ఫిజికల డైరెక్టర్ సాన బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర విభాగంలో 10 వ, తరగతి చదువుతున్న బుర్ర హర్షవర్ధన్ నవంబర్ 11 న, జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ తరం యువజన సంఘం వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాలిపల్లిలో జిల్లా స్థాయి బాల బాలికల జూనియర్ కబడ్డీ పోటీలు నిర్వహించగా అందులో అత్యంత ప్రతిభ కనబరన హర్షవర్ధన్ ఈ నెల 5 నుండి 7 వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే బాలుర జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. బాలికల విభాగంలో 9 వ, తరగతి చదువుతున్న ఎంద్ర సంజన, కేశవేని అన్విత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై ఈ నెలలోనే 2 నుండి 4 వరకు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ లో పాల్గొన్న విషయం తెలిసిందే. ఎంపికైన విద్యార్థులను హెచ్. ఎం పావని, అమ్మ ఆదర్శ కమిటి చైర్పసన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఈ తరం యువజన సంఘం సభ్యులు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు అభినందించారు.

1



# పంచాయితీ పోరు.. పల్లెల్లో జోరు..!

- గ్రామాలలో వేడెక్కిన రాజకీయం..
- ఓటర్లను ఆకర్షించేందుకు దవతులు



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 04 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలల్లో పల్లెల్లో ఇప్పుడిప్పుడే రాజకీయాలు వేడెక్కుతున్నాయి. గ్రామాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం కావడంతో వలస వెళ్లిన వారికి అభ్యర్థులు ఫోన్లు చేస్తూ గ్రామానికి వచ్చి ఓటు వేయాలని వేడుకుంటున్నారు. అందుకు అవసరమైన రవాణా ఖర్చులు కూడా పంపుతున్నారు. దీంతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొన్నది. బీసీలు, జనరల్‌కు కేటాయించిన సర్పంచ్ స్థానాల్లో పోటీ తీవ్రంగా ఉన్నది ఏడాదిన్నర కాలంగా ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అని ఎదురు చూస్తున్న ఆశావహులకు ప్రభుత్వం ఆకస్మాత్తుగా ఎన్నికలకు వెళ్లడంతొ మొదటి విడతలో పోటీ చేసే అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలంటే సర్పంచ్ అభ్యర్థికి కనీసం 10నుంచి 25లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుండగా, వార్డు సభ్యులకు పోటీచేసే అభ్యర్థులకు లక్ష రూపాయల వరకైనా ఖర్చు కానున్నాయి. ఎన్నికల సమయం ఎక్కువ లేనందున డబ్బుల కోసం అభ్యర్థులు అప్పులు చేస్తూ మరియు భూములు, బంగారాలు, తాకట్టు కార్యాలయలను ఆశ్రయిస్తూ డబ్బులు తెచ్చి వచ్చిన డబ్బులతో ఖర్చులకు వెనకడుగు వేయడం లేదు. దీంతో గ్రామాల్లో రాజకీయాలు ఒక్క సారిగా వేడెక్కాయి కొన్ని గ్రామాలలో ప్రధాన పార్టీల నాయకులు ఆయా వర్గాల ప్రజల మద్దతు కూడగట్టేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఓటర్లను ఆకర్షించేందుకు దావతులను మొదలుపెట్టాగా. మరి కొన్ని గ్రామాల్లో ఎవరిని గెలిపిస్తే బాగుంటుందనే చర్చ ప్రజల్లో మొదలైంది. ఇంకొన్ని గ్రామాల్లో అభ్యర్థులు గల్లి గల్లికి తిరుగుతూ ఈసారి తమకే మద్దతు ఇచ్చి గెలిపించాలని గ్రామ అభి వృద్ధి, సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పనులు చేస్తానంటూ వాగ్దానాలు గుప్పిస్తున్నారు. ఏదేమైనా మండలల్లో గ్రామాలలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉండనుంది. దీంతో ఆయా పార్టీకి చెందిన వారు ఇద్దరికీ పైగా నామినేషన్లు వేయగా, వారిని బుజ్జగించేందుకు నాయకులు రంగంలోకి దిగుతూ ఓటర్లను తమ వైపునకు తిప్పుకొని ఎన్నికల్లో గెలుపొందేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తపనతో తహతహలాడుతున్నారు.

# పంచాయతీ ఎన్నికలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని
- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రవికుమార్

**మేకార్తి దినపత్రిక , డిసెంబర్ 04 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి గరిమ అగ్రవాల్, జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రవి కుమార్ తో కలిసి గురువారం హాజరయ్యారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాలపై ఎన్నికల కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగే లో చూడాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి- పోల్ నందు పెండింగ్ లేకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్లలో వాలీడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పనిసరిగా సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలెటేషన్ సెంటర్ ఏర్పాటు



చేయాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల్లో ఒక్క ఓటు కూడా చాలా ముఖ్యంగా మారుతుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.లా అండ్ ఆర్డర్ అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో అక్రమంగా నగదు, మద్యం, ఆభరణాలను ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తరలించే పక్షంలో నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని, పోలింగ్ నాడు సరిహద్దు ప్రాంతాల్లో అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సీజన్ నడుస్తున్నందున రైతుల వద్ద నుంచి ఆధారాలు పరిశీలించాలని , పంట డబ్బులకు ఆధారాలు ఉంటే సీజ్ చేయవద్దని పేర్కొన్నారు.సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీపీఓ షరీఫుద్దిన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ లో చేరిక.

- అభివృద్ధికి ఆకర్షితులై 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండా కప్పుకున్నారు.
- పార్టీ లో చేరిన కార్యకర్తలను స్వాగతించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరిన మునిపల్లి మండలం గార్లపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఈశ్వరప్ప , మాజీ సర్పంచ్ నాగేందర్ పటేల్ అద్వర్యం లో వచ్చిన సుమారు 100 మంది కార్యకర్తలు. అందోల్ నియోజకవర్గం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా మునిపల్లి మండలం లో ఏంతో ప్రతిష్టాత్మకంగా సింగూర్ బ్యాక్ వాటర్ పైన ఆరు గ్రామాలను కలుపుతూ 18 కోట్ల రూపాయలతో గార్లపల్లి - తక్కడపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం తో పాటు , 42 కోట్ల రూపాయల తో నిర్మిస్తున్న తాటి పల్లి - ముక్తకేశారం ల మధ్య నిర్మిస్తున్న డబుల్ రోడ్డు , 70 కోట్ల రూపాయల తో నిర్మిస్తున్న సింగితం - కోదూరు రోడ్డు , బుదేరా - సిరూర్ గ్రామాల మధ్య నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులు , అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమము లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లోడి సతీష్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ లో చేరిన ముఖ్య కార్యకర్తలు %ూ% సుధాకర్ , %ూ% మాణేయ్య , అమరనాథ్ , చిన్న సిద్దన్న , %ూ% శంకరయ్య , సంగమేశ్వర్ , %ూ% మాణేయ్య , ఇమామ్ సాబ్ లు పాల్గొన్నారు .

# మంత్రివర్గంలో నవీన్ యాదవ్ కు స్థానం కల్పించాలి.

**బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి.**



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ కు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కనివిని ఎరగని రీతిలో బీసీ సంఘాలు బీసీ ప్రజలు ఏకతాటిపైకి వచ్చి గెలుపుకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండున్నర కోట్ల బీసీ జనాభాను దృష్టిలో పెట్టుకొని మంత్రివర్గంలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాదులోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ వచ్చి తన గెలుపుకు కృషిచేసిన జాజుల శ్రీనివాస్ గౌడ్, గణేష్ చారి,గుజ్జ కృష్ణ తదితర బీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. బడ్జెట్లో బీసీలకు సబ్ ప్లాన్ పై మాట్లాడుతానని చెప్పారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో అడిగిన వెంటనే బీసీ అభ్యర్థిని నిలబెట్టినందుకు కాంగ్రెస్ అధిష్టానం, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల శ్రీనివాస్, విక్రమ్ గౌడ్, మని మంజరి, నరసింహ చారి, బ్రహ్మచారి, కోలే జగన్నాథం, శ్యామల, శేఖర్, వీరస్వామి, నరసింహ, ప్రొఫెసర్ బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామలలో వేడెక్కిన పంచాయతీ...

- బరిలో నిలిచిన అభ్యర్థుల వివరాలు
- మొదటి విడత అభ్యర్థుల ఖరారు
- గుర్తుల కేటాయింపుతో ఊపందుకున్న ప్రచారం
- రెండో విడతలో ముగిసిన స్క్రుటినీ
- మూడో విడత గ్రామాల్లో మొదలైన నామినేషన్లు




**వేములవాడ ఆర్ సి, డిసెంబర్ 4, మేకార్తి ప్రతినిధి :**

గ్రామాల్లో రాజకీయ 'పంచా యతీ' వేడెక్కింది. మొదటి విడత ఎన్నికలు జరిగే గ్రామాల్లోని అభ్యర్థుల జాబితా ఖరారైంది. బరిలో నిలిచిన వారికి అధికారులు గుర్తులు సైతం కేటాయించా రు. దీంతో అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నా రు. సర్పంచ్‌గా ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో కు లసంఘాలను, యువజన సంఘాలను కలుపుకొని ముందుకెళ్తున్నారు. పలు కులసంఘాలకు ఇది చే స్తాం.. అది చేస్తామంటూ తాయిలాలు ఇస్తూ వారి ని కలుపుకొని వెళ్తున్నారు. ఈనెల 11న జరిగే ఎన్ని కల్లో భారీ పోలింగ్ జరిగేలా ప్రణాళికలు వేస్తున్నా రు. ఉద్యోగరీత్య ఇతర గ్రామాల్లో ఉంటున్న తమ బంధువులు, అనుచరులను గ్రామాలకు రప్పించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు.

**వేకువజాము నుంచే ఇండ్ల వద్దకు..**

గ్రామాల్లో జనం ఉదయం 9 గంటలు దాటిందంటే ఇళ్ల వద్ద కనిపించరు. ఉదయం సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఉదయం 7 గంటల నుంచే ప్రచారం మొదలుపెట్టారు. అక్కా, బావ, మామ, చెల్లె.. అంటూ వరుసలు కలిపి ముందుకెళ్తున్నారు. ఈసారి ఎలైగానా తమకే ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు.

**బుజ్జగింపులతో విత్‌డ్రాలు**

వేములవాడ ప్రాంతంలోని మొదటిదఫా జరిగే సర్పంచ్ ఎన్నికలకు బుధవారం విత్‌డ్రా చేయించేందుకు రాజకీయ పార్టీల పెద్దలు రంగంలోకి దిగారు. పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతుగా నిలిస్తే భవిష్యత్‌లో మంచి పదవుల్లో అవకాశం ఇస్తామంటూ హామీ ఇచ్చి విత్‌డ్రా చేయించారు. ఇలా చాలా గ్రామాల్లో రెబెల్స్‌గా ఉన్న పలువురు పార్టీ నాయకులను ఎన్నికల బరిలో నుంచి తప్పించి పార్టీ బలపరిచిన అభ్యర్థికి పోటీలేకుండా చూసుకున్నారు.

**పల్లెల్లో పంచాయితీలు**

తొలివిడత పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లోని అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు పూర్తికాగా.. రెండో విడతలో బుధవారం నామినేషన్ల స్క్రుటినీ ముగిసింది. మూడో విడత పంచాయతీలకు నామినేషన్లపర్వం మొదలైంది. దీంతో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల్లో ఎన్నికల కోలాహలం కనిపిస్తుంది. కులాలు, వర్గాల వారీగా తమ వారినే గెలిపించుకుందామనే ఆలోచనలో ప్రజలు ఉన్నారు. ఈమేరకే నామినేషన్లు వేస్తున్నారు.

**రుద్రంగిలో ఏడు గ్రామాలు ఏకగ్రీవం**

చందుర్తి/రుద్రంగి/వేములవాడఅర్బన్/కోనరావుపేట: రుద్రంగి మండలంలోని పది గ్రామాలకు ఏడు 7 గ్రామాలు ఏకగ్రీవం కాగా.. మూడు గ్రామాలకు మాత్రమే ఎన్నికలు జరుగనున్నాయి. గైదిగుట్టతండా, అడ్డబోర్‌తండా, వీరునితండా, చింతామణితండా, బడితండా, రూప్లానాయక్‌తండా, సర్పంచ్‌తండా గ్రామపంచాయతీలు ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు. మిగిలిన మూడు గ్రామాల్లో పది మంది సర్పంచ్ అభ్యర్థులు, మండలంలోని 86 వార్డులకు 52 వార్డులు ఏకగ్రీవం అవ్వగా మిగిలిన 34 వార్డులకు 91 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కోనరావుపేట మండలంలో రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి.చందుర్తి బరిలో 64 మంది చందుర్తి మండలంలోని 19 జీపీల్లో 113 మంది నామినేషన్లు వేయగా పరిశీలనలో 27 నామినేషన్లు తొలగించగా 86 మంది మిగిలారు. వీరిలో బుధవారం 22 మంది విత్‌డ్రా చేసుకోవడంతో 64 మంది బరిలో నిలిచారు. 174 వార్డుస్థానాలకు 399 నామినేషన్లు వచ్చాయి. 25 వార్డులకు సింగిల్ నామినేషన్లు వేయడంతో 24 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. బుధవారం మరో వార్డు ఏకగ్రీవమైంది. 149 వార్డులకు 373 మంది అభ్యర్థులు వార్డు సభ్యులుగా పోటీలో ఉన్నారని చందుర్తి ఎంపీడీవో రాధ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలంలో 11 గ్రామపంచాయతీల్లో 47 మంది సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉండగా.. 104 వార్డు స్థానాలకు 12 ఏకగ్రీవం కాగా.. 218 మంది పోటీ చేస్తున్నారు.మండలం జీపీలు ఏకగ్రీవ సర్పంచ్ వార్డుసభ్యుల జీపీలు అభ్యర్థులు అభ్యర్థులు వేములవాడఅర్బన్ 11 ం 47 218 వేములవాడరూరల్ 17 ం 52 262 కోనరావుపేట 28 02 122 459 చందుర్తి 19 64 373 రుద్రంగి 10 07 10

# ఇంట్లో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 04 ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలో బుధవారం రోజున సద్ది రాజిరెడ్డి తండ్రి మల్లారెడ్డి వయస్సు 40 సంవత్సరాలు అనునతడు డ్రైవర్ గా చేసుకుంటూ జీవించేవాడు రాజిరెడ్డి భార్య కొన్ని సంవత్సరాల క్రితం చనిపోగా ప్రస్తుతం తన తల్లి దగ్గర ఉంటున్నాడు గత మూడు రోజుల నుండి ఎలాంటి పనికి వెళ్లకుండా తాగుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు బుధవారం రోజున రాత్రి అన్నం తిని పడుకుంటున్నాను అని మరునాడు ఉదయం తలుపు తీయకపోగా తలుపులు పగలగొట్టి చూసేసరికి ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయాడని మృతుడు ఒంటరితనం వలన ఊరిపెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు అని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ఎస్ఐ సిహెచ్ గణేష్ తెలిపారు.

# నా ఊరు బంధనపల్లి అభివృద్ధికి మార్గరేఖ

**– మన గ్రామ సమస్యల గుర్తింపు పరిష్కారాల ప్రణాళిక**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04**

బంధనపల్లి గ్రామ అభివృద్ధి కోసం రూపొందించిన సమగ్ర ప్రణాళికలో గ్రామంలోని పది ప్రధాన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కార మార్గాలను స్పష్టంగా సూచించారు. గ్రామ పెద్దలు, యువత, మహిళల సూచనలతో సిద్ధమైన ఈ మార్గచిత్రం గ్రామ అభివృద్ధికి దిశానిర్దేశంగా నిలుస్తోంది. మట్టి రోడ్ల సమస్య%ౌ% సిమెంట్ రోడ్లే పరిష్కారం గ్రామంలో వర్షాకాలంలో మట్టి రోడ్లు మురుగుగా మారి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఎండాకాలంలో దుమ్ము మరింత ఇబ్బంది. ఈ సమస్యను నివారించేందుకు ప్రతి వాడలో సిమెంట్ రోడ్ల నిర్మాణం అత్యవసరమని సూచించారు.వీధి లైట్లు అవసరం రాత్రి భద్రతకు ప్రధాన అడుగు గ్రామంలోని చాలావరకు వీధుల్లో లైట్లు లేకపోవడంతో రాత్రివేళల్లో భయం, ప్రమాదాలు పెరుగుతున్నాయని నివాసులు తెలిపారు. ప్రతి వీధిలో సోలార్ లేదా కరెంట్ వీధి లైట్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. డ్రెయినేజ్ లేక పారిశుద్ధ్యం బలహీనం కాల్వలు లేకపోవడంతో చెత్త పేరుకుపోవడం, దోమలు పెరగడం వంటి సమస్యలు విస్తరిస్తున్నాయి. ప్రతి వాడలో శాస్త్రీయ పద్ధతిలో సైడ్ కాల్వలు నిర్మించాల్సిన అవసరం ఉందని నివేదిక తెలిపింది.ఎస్.సి కాలనీ అభివృద్ధి ఆదర్శ కాలనీ దిశగా ఎస్.సి కాలనీలో ఇళ్లు ఎత్తుగా ఉన్నప్పటికీ రహదారులు, కాల్వలు అందుకు సరిపోవడం లేదు. సిమెంట్ రోడ్లు, డ్రెయినేజ్, వీధి లైట్లు, బోర్లు, ఇంటింటికీ నీటి ట్యాప్‌లు ఏర్పాటు చేస్తే కాలనీ ఆదర్శంగా మారుతుందని నివేదిక పేర్కొంది.పంచాయతీ భవనం పాతదే%ౌ% ఆధునిక భవనం అవసరం గ్రామ పంచాయతీ భవనంలో సౌకర్యాలు తక్కువ. అందుకే కొత్త ఆధునిక పంచాయతీ భవన నిర్మాణం, చిన్న పార్క్ ఏర్పాటు, ప్రతి చౌరస్తాలో డస్ట్బిన్లు, రోజూ చెత్త సేకరణ వాహనం అవసరమని సూచించారు. యువత అభివృద్ధి గ్రామ భవిష్యత్తుకు పునాది గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు



అందించేందుకు ప్రత్యేక చర్యలు, లైబ్రరీ ఏర్పాటు, క్రీడాకారులకు గ్రౌండ్ నిర్మాణం ముఖ్యమని అభిప్రాయాలు వెలువడ్డాయి.రవాణా నీటి వనరుల పునరుద్ధరణ గ్రామంలో చిన్న బస్‌స్టాండ్ ఏర్పాటు, పాత కుంటలు, కాలువల పునరుద్ధరణ ద్వారా వ్యవసాయానికి నీటి నిల్వ పెంచాల్సిన అవసరం ఉందని నివేదిక తెలిపింది.ఆలయాల అభివృద్ధితో గ్రామ సంస్కృతికి బలం బోనాల ఉత్సవాలకు ఘనత కల్పిస్తూ, పోచమ్మ, బీరప్ప, హనుమాన్ దేవాలయాల అభివృద్ధి, లక్ష్మీ నరసింహస్వామి ఆలయ విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.తాండా అభివృద్ధి సమానత్వమే లక్ష్యం తాండాలో కూడా సిమెంట్ రోడ్లు, సోలార్ లైట్లు, బోర్లు, దుర్గామాత ఉత్సవాలకు నిధులు అవసరం. అదనంగా అంబేద్కర్, శివాజీ విగ్రహాల ప్రతిష్టాపనతో సామాజిక చైతన్యం పెరుగుతుందని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పారదర్శక గ్రామ పాలనే అభివృద్ధికి పునాది ప్రతి నెల సర్పంచ్ వార్డు సభ్యుల సమావేశాలు, ప్రతి ఆరు నెలలకు గ్రామసభ నిర్వహణ తప్పనిసరి చేయాలని సూచించారు. నిధుల వినియోగంపై ప్రజలకు పూర్తి పారదర్శకత ఉండాలని అభిప్రాయపడ్డారు.సారాంశం బంధనపల్లి గ్రామ అభివృద్ధి కోసం రూపొందించిన పది అంశాల ప్రణాళికలో రోడ్లు, డ్రెయినేజ్, వీధి లైట్లు, తాండా ఎస్.సి కాలనీ అభివృద్ధి, యువత శ్రేయస్సు, ఆలయాల అభివృద్ధి, రవాణా సౌకర్యాలు, పారదర్శక పాలన ప్రధానంగా సూచించబడ్డాయి. ఈ అంశాలు అమలు చేస్తే బంధనపల్లి ఆదర్శ గ్రామంగా ఎదుగుతుందని గ్రామ ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లూరు, నారాయణరావుపేట , పెద్దలింగారెడ్డిపల్లి గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల్లో భద్రతా విశ్వాసాన్ని పెంచే ఉద్దేశ్యంతో సిద్దిపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యం. శ్రీను ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఎన్నికల సందర్భంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మరియు ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేసే దిశగా ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్ గ్రామస్తులకు ఎన్నికల నియమావళి గురించి తెలియజేసి, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరారు.ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్, ఆర్ ఎస్ ఐ సాయి చరణ్ , పుష్ప మరియు రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పరకాల నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాలు వేగవంతం

**– కాంగ్రెస్ సంక్షేమ పథకాలే మన బలం :**
**– ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04**

బుధవారం గీసుగొండ మండలంలోని ఊకల్ క్రాస్ వద్ద ఎస్ఎస్ గార్డెన్‌లో గీసుగొండ సంగెం మండలాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ కీలక నేతలతో గ్రామపంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పరకాల



శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే మనకు ఆయుధం. ఇందిరమ్మ పాలనను ఆశీర్వదించండి మన కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించండి” అని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలోని 109 గ్రామాల్లో సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ మద్దతుదారులదే కావాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో కీలక నాయకులు సమన్వయంతో పనిచేసి, సర్పంచ్ అభ్యర్థులను కాంగ్రెస్ కండువాలతో తన ముందు నిలబెట్టాలని సూచించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ %-% సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500కు గ్యాస్,సన్న బియ్యం,ఇందిరమ్మ ఇళ్లు,రెండు లక్షల రుణ మాఫీ,వరికి 500 బోనస్,కొత్త రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలను ప్రజలకు వివరించి ఓటు అడగాలని సూచించారు.అదే సమయంలో,“మన పార్టీకి చెందిన వారు, కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి ప్రయత్నిస్తే సహించం. పార్టీలో ఎంతటి వారైనా క్షమించం” అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక మెజారిటీ సీట్లు గెలుస్తుందనే నమ్మకం ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీ అంతా ఏకమై పనిచేస్తే పరకాల నియోజకవర్గం మొత్తం కాంగ్రెస్ జెండాలతో కళకళలాడుతుందని ఆయన ఉత్సాహం వ్యక్తం చేశారు.

# జెడ్ పి హెచ్ ఎస్అయినాపూర్ విద్యార్థులకు

**– ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి**
**– అవగాహన కల్పించిన గజ్వేల్ ట్రాఫిక్ ఎస్ ఐ నీరేష్.**



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

గజ్వేల్ ట్రాఫిక్ ఎస్ ఐ నీరేష్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు నిజజీవితంలో ఎప్పుడూ అవసరపడతాయి ఎప్పుడూ కూడా రోడ్డుకు ఎడమవైపు నడవాలి, మెయిన్ రోడ్డు క్రాస్ చేసేటప్పుడు రెండు వైపులా వాహనాలు వస్తుంది పోతుంది చూసుకొని రోడ్డు దాటాలని సూచించారు. ఎప్పుడూ కూడా ఫుట్ పాతులపైనే నడవాలి. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. మరియు కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ నుంచి బీజేపీ లో స్థానిక ఎన్నికలలో ఊపందుకుంటున్న బిజెపి

**– డా.పగడాల కాళీ ప్రసాద్ రావు**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04**



ఆత్మకూరు మండల్ పెద్దాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్త మామునురు శ్రీనివాస్ బుధవారం జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలోకి చేరడం శ్రీనివాస్ కి భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో నామని ఐలయ్య కోడేపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో బీసీ యువకుడిపై దాడి

**– హుజురాబాద్‌లో బీసీ జేఏసీ ఆందోళన**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04**



నల్గొండ జిల్లాలో బీసీ సామాజిక వర్గానికి చెందిన యాదగిరిపై అగ్రవర్ణాలకు చెందిన సందీప్ రెడ్డి చేసిన అమానుష దాడిని ఖండిస్తూ హుజురాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు.నిరసనలో ప్రసంగించిన బీసీ జేఏసీ నేతలు స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏళ్లయ్యినా అగ్రవర్ణాల ఆగడాలు తగ్గే పేర్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా యాదవ యువతి నాగలక్ష్మి సర్పంచ్ పదవికి నామినేషన్ వేయడం నేపథ్యంగా ఆమె భర్త యాదగిరిని కిడ్నాప్ చేసి మూత్రం తాగించిన సందీప్ రెడ్డికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.బలహీన వర్గాలపై దాడులను అడ్డుకునేందుకు రాష్ట్రంలో బీసీ వర్గాలు ఐక్యంగా ఉద్యమం ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీసీ జేఏసీ, ప్రజా సంఘాల పదవిదారులు ఉప్పు శ్రీనివాస్, వడ్లాల ప్రభాకర్, కామనీ సమ్మయ్య, ఆళ్ళ కేశవులు, మాడుగుల ఓదెలు, రామ్ సారన్న, మధుకర్, కందుల రవీందర్ గౌడ్, శ్రీకాంత్, టి.శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ ముదిరాజ్, సిహెచ్.సురేష్, కె.క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా ఓ వ్యక్తి మృతి కేసు నమోదు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04**

నా మనవి ఏమనగా నేను గడ్డం దివ్య భర్త జితేందర్ వయస్సు 30 సంవత్సరాలు కులం ఎస్సీ మాల గ్రామం వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపేట అను నేను ఆపైరల్ పార్క్ లో పనిచేస్తాను. నాకు వెంకటాపూర్ గ్రామానికి చెందిన గడ్డం జితేందర్ తండ్రి బాలరాజు వయసు 36 సంవత్సరాలు కులం ఎస్సీ మాల అను అతనితో గెలిచింది మాకు ఒక కొడుకు నిశాంతు వయసు 11 సంవత్సరాలు అను అతను సంతానం కలదు నా భర్త జితేందర్ మా గ్రామానికి చెందిన సందవేని శ్రీనివాస్ కులం గొల్ల అని ట్రాక్టర్ పై డ్రైవర్గా పనిచేస్తున్నాడు ఇట్టి గ్రామంలో ఈరోజు అనగా 04/012/2025 రోజున ఉదయం 7 గంటలకు నా భర్త మా ఇంటి వద్ద నుండి ట్రాక్టర్ నడుపుకుంటూ వెళ్ళాడు తర్వాత ఈరోజు అందాల రెండు గంటల 30 నిమిషాలకు మధ్యాహ్నం ట్రాక్టర్ ఓనర్ అయిన శ్రీనివాస్ వ్యవసాయ భూమి పోతిరెడ్డి పల్లె రోడ్డు వెంబడి దానిని దున్నడానికి ట్రాక్టర్ నెంబర్ %స్త్ర% 23-8341 అను నెంబర్ గల ట్రాక్టర్ వెనకాల కల్టివేటర్ పై రెండు కేజీ వీల్స్ పెట్టుకుని వెళ్తుండగా మార్గమధ్యలోని మామిళ్ల లక్ష్మీ వ్యవసాయ పొలం వద్ద చేరుకోగానే అక్కడ కల్టివేటర్ పైనుంచి కేజీ వీళ్ళు పడిపోగా ఒకసారిగా ట్రాక్టర్ నడుపుతున్న నా భర్త వెనుకకు తిరిగి చూడగా ఒక్కసారిగా ట్రాక్టర్ ఎడమవైపు వెళ్లి ప్రమాదవశాస్సు మామిళ్ల లక్ష్మీ పొలంలో నా భర్త పై ట్రాక్టర్ పల్టీ కొట్టింది అట్టి శబ్దం విని అక్కడే ఉన్న మామిండ్ల సుమలత వచ్చి చూసి మా గ్రామస్తులైన పొన్నాల శ్రీకాంత్ గంటె శ్రీనివాస్లకు చెప్పగా వారు వచ్చి ట్రాక్టర్ను లేపి నా భర్తను బయటకు తీయగా నా భర్త మరణించి ఉన్నాడని మాకు తెలపగా వెంటనే నేను నా అత్త లక్ష్మి గడ్డం రవి లము అక్కడికి వెళ్లి చూడగా నా భర్త ట్రాక్టర్ మల్టీ కొట్టడం వల్ల ప్రమాదంలో మరణించి ఉన్నాడు. తర్వాత మేము నా భర్త శవం ను సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి మార్చురీ గదిలో పెట్టినాము కావున మా బంధువులు రావడం వల్ల ఫిర్యాదు ఆలస్యం అయ్యింది. నా భర్త జితేందర్ ట్రాక్టర్ నడుపుకుంటూ వెళు ౼ండగా వెనకాల ఉన్న కేజీ వీల్స్ రెండు కింద పడిపోగా వెనకాల చూడగా ట్రాక్టర్ ప్రమాదవశాత్తు దినవైపు వెళ్లి మామిడి లక్ష్మి పొలంలో నా భర్త పై పల్టీ కొట్టగా తల పగిలి గాయాలతో అక్కడికక్కడే మరణించినందున చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై గారికి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ రెడ్డి గారు తెలిపారు.

# వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04**



ఇల్లంతకుంట: వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని ఏఎంవిఐ రజనీ దేవి పేర్కొన్నారు, రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీలను చేపట్టారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు, అగ్రికల్చర్ పేరుతో ఉన్న ట్రాక్టర్లను రవాణాకు వినియోగించరాదన్నారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారము వాహనాల నంబర్ ప్లేట్లు ఉండాలన్నారు, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని సూచించారు, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు, తనిఖీలలో 10 వాహనాలను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు, కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు...

# మల్యాల మండలంలో బిజెపి తరఫున ఏకగ్రీవంగా విజయం సాధించిన వార్డ్ సభ్యులు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04**



మల్యాల మండల పరిధిలో జరిగిన వార్డ్ సభ్యుల ఎన్నికల్లో బిజెపి తరఫున ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా విజయం సాధించారు. లంబాడిపల్లి గ్రామం నుంచి పత్రి కోటేష్, మాధవినేని నీరజవీరేందర్, కట్ల జ్యోతి, తక్కలపల్లి గ్రామం నుంచి కందుల వినోద్, మ్యాడంపెల్లి గ్రామం నుంచి పోరెడ్డి రంజిత్‌లు బిజెపి అభ్యర్థులుగా ఎన్నికయి ఏకగ్రీవంగా గెలుపొందారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు విజేతలను అభినందిస్తూ, ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతీయ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తామని వారు తెలిపారు

# నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట స్థానిక ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. కేజీ టూ పీజీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో తరగతి గదిలో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం మెనూపై ఆరా తీశారు.కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఖాతాలో రెండో సర్పంచ్ యామాపూర్ సర్పంచ్ నగేష్ ఏకగ్రీవం

### కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏకగ్రీవ సర్పంచి నాగేష్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం. ఇబ్రహీంపట్నం మండలం. యామాపూర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కనుక నగేష్ ఏకగ్రీవ ఎన్నిక కావడంతో కోరుట్ల నియోజకవర్గం లో ఇది రెండవ సర్పంచ్ గా ఏకగ్రీవం కావడం ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్ గ్రామం సర్పంచ్ స్థానానికి ఏకగ్రీవం కావడంతో దీనితో కాంగ్రెస్ పార్టీ ఖాతాలో రెండు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా అయిన సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావులకు గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏకగ్రీవ సర్పంచ్ అభ్యర్థి నగేష్ కు



శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు యామాపూర్ ప్రజలు పాల్గొన్నారు

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04



జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షున్నీ శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గం లో సర్పంచ్ ఎన్నికలలో మెజారిటీ గ్రామపంచాయతీలో ఏకగ్రీవ ఎన్నిక జరిగేలా అభ్యర్థులను ప్రోత్సహించడానికి నిర్ణయించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04

కొండగట్టు లో జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ముత్యంపేట సరస్వతీ గ్రామ సంఘం మరియు కొండగట్టు జై హనుమాన్ గ్రామ సంఘం బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడానికి గ్రామ సంఘంలో ఉన్న సంఘాలు అన్నియు కూడా పెద్ద మనసుతో నిత్యవసర వస్తువులు మరియు బియ్యం పంపిణీ చేశారు జై హనుమాన్ గ్రామ సంఘంలో ఉన్న సంఘాలు 20వేల నగదు ఆర్థిక సహాయం అందించారు ఇందులో భాగంగా జగిత్యాల్ ఏపీ డి మేడం సునీత, మల్యాల మండల ఏ పి ఎం దేవరాజ్, సీసీ గంగారాజం, మల్లేశం, కృష్ణమోహన్, అశోక్, మండల సమైక్య అధ్యక్షురాలు ఆమని, మండల కార్యదర్శి అన్విత, ఎమ్మెస్ అకౌంటెడ్ సరిత, గ్రామ సంఘాల అధ్యక్షులు, వివో ఏ పొన్నగంటి సుధా, ఆకుల సుమలత, గాజుల సుధా, బోట్ల లక్షిత, రజిత, జల, సంఘ సభ్యులు పాల్గొన్నారు



# కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ ఆధ్వర్యములో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04



సింగరేణి :కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ఆర్‌సిఓఏ క్లబ్ నందు బుధవారం డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించికొని ఉదయం 11.00 గంటలకు కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ సంయుక్తముగా దివ్యాంగులకు ఆటల పోటీలు సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు విశిష్ఠ అతిథిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, గౌరవ అతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి.మధుర వాణి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మన సంస్థ ఛైర్మన్ %ఽ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో భాగముగా మనం కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలు సంయుక్తముగా ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని, సింగరేణి సంస్థ ప్రతీ ఏడాది ఈ వేడుకలకు ప్రత్యేకముగా బడ్జెట్ ను కేటాయిస్తున్నది అని తెలిపారు.సురక్షితమైన సమగ్రమైన సమాజం లో దివ్యాంగులను భాగస్వామ్యం చేయటం అనే నినాధం తో ఈ వేడుకలను నిర్వహించుకుంటున్నాం అని, వారి హక్కుల గురించి సమాజం లో వారిని కూడా భాగస్వామ్యం చేయటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని, దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని కోరారు.మంచిగా ఉన్న పిల్లలనే చూడటం కష్టం గా ఉన్న ఈ రోజులలో దివ్యాంగులైన పిల్లల కొరకు చాలా ఓపికగా సేవా దృక్పధం తో పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్నటువంటి శాంతి వెల్ఫేర్ స్కూల్ నిర్వహకులను గౌతమి దివ్యాంగుల స్కూల్ వారిని అభినందించారు.అనంతరం దివ్యాంగులకు ఆటల పోటీలు సాంస్కృతిక పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెమ్ రాజు, జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్, మధుర వాణి షాలెమ్ రాజు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) అసిస్టెంట్ అసిస్టెంట్బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏజిఎం పర్సనల్ జివి మోహన్ రావు, డిజిఎం పర్సనల్ బి.శివ కేశవ రావు, డివై. పిఎం లు జి.హరీష్, కే.సునిల్ కుమార్, సీనియర్ పిఓ లు ఎం.మురళి, ఎన్.సుజ్ఞాన్, శాంతి వెల్ఫేర్ డెఫ్ డంబ్ ప్రిన్సిపల్ శ్రీమతి డాఎం క్రిసోలైట్, గౌతమి దివ్యాంగుల స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి, ఉపాధ్యాయులు, 40 మంది దివ్యాంగులు, సేవా కో-ఆర్డినేటర్ సిహెచ్. సాగర్,సింగరేణి సేవా సెక్రెటరీలు అనిత, సేవా సభ్యులు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం అభివృద్ధి పై ప్రత్యేక ఫోకస్,,,!!

- గిరిజన సంస్కృతిసంప్రదాయం సంప్రదాయం ఉట్టిపడేలా పనులు,,
- అబ్బుర పరచెవిధంగా సోలహర్ తోరణం,,
- మహజాతరపై మాస్టర్ ప్లాన్ పనులు,,,
- వారంలో గద్దెలకు మూహుర్తం ఖరారు,,,

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04

మహజాతర సమీస్తుంది భక్తుల రద్దీపెరుగుతుంది మేడారం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టింది యుద్ధప్రాతిపదకన పనులుచేస్తున్నారు గిరిజన సంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడెవిధంగా పనులు చేపిస్తున్నారు. కోట్లాది రూపాయల నిధులతొ ఈపనులు ఉండబోతున్నాయి, సమ్మక్క-సారలమ్మ గద్దెలను విస్తరన చేశారు, పగిడిద్దరాజు,గోవిందరాజు గద్దెలను ఆదునీకరణ చేశారు కొత్తగా ప్రహరీగోడ ను నిర్మించారు ఆధునికంగా సాలహరం ఉండబోతుంది కలాతోరణం ఉట్టిపడె విధంగా రూపుదిద్దు కుంటుంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రభుత్వం పనులు చేపిస్తుంది,వారానికి కోక సారి ఈ ఎస్ సి చీఫ్ సందర్శించడం పనులను తొందరగా అయెవిధంగా చేపిస్తున్నారు



ప్రభుత్వ ప్రత్యేక దూతగా పంపించారు,

**ఈవారంలో గద్దెలకు ముహుర్తం,,?**

ఈ వారంలో గద్దెలకు మూహుర్తం పిక్స్ చేసినట్లు తొల్సింది పనులన్నీ పూర్తయినట్లుంది, అన్నివిధాలుగా రంగంసిద్ధంచేసి ఉన్నారు, గురువారంతొ ప్రహరీపై స్తంబాలను నిలబెట్టడం పూర్తయింది, ఇక ఓపనింగు చేయడమె మిగిలింది, గద్దెలు,ప్రహరీపనులు, స్తంబాలను నిలబెట్టడం కత్తిమీదసాము వలెమారింది,

**సిద్ధమవుతున్న పూజారులు!**

గద్దెలనిర్మాణం పనులు పూర్తయినట్లు తెవడంతొ పెనుగొండ పూజారులంతా సిద్దవుతున్నారు, పెనకవంశస్తులు ప్రధానపూజారి అద్వర్యంలొ పూజారులు, మహిళలు సిద్ధమైనారు ఒకరోజు ముందుగా తరలిరానున్నారు,లిఅదేవిధంగా కొండాయి నుంచి గోవిందరాజు,,పూజారులు,,!కొండాయి నుంచి గోవిందరాజు పూజారు కాక వెంకటేశ్వర్లు అద్వారంలొ గోవర్ధన్ కాక జనార్ధన్ మహిళలు సిద్దమవుతున్నారు. కొండకయి నుంచి ఊరట్టం మీదుగా మేడారం చేరుకుంటారు, ఆరోజంతా పండుగవాతావరణం ఉంటుంది,

# కోహిర్ లోని ఆయా పంచాయతీ ఎన్నికల జోరు.

- ఓటర్లను మభ్యపెట్టేందుకు నేతల డ్రామాలు.
- కుల సంఘాలతో సంఘ పెద్దలతో చర్యలు.




మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా రాజకీయ నాయకులు ఓటర్లను భ్రమల్లో ముంచుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారికంగా గుర్తులు కేటాయించకముందే, పలు రాజకీయ పార్టీల నేతలు కార్యకర్తలను, ఓటర్లను ఆకర్షించేందుకు తరచూ గా సంప్రదింపులు జరుపుతూ మారుతున్న వాగ్దానాలతో మైమరపిస్తున్నారు.స్థానికంగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, వివిధ పార్టీల నుంచి కార్యకర్తలను తమ పార్టీలో చేరమని ఆహ్వానిస్తూ, భారీ హామీలు ఇస్తున్నారు.కుల సంఘాలతో చర్యలు జరుపుతూ కార్యకర్తలను, ఓటర్ లను గందరగోళంలో పడేస్తున్నారు. ఇదే సమయంలో సామాన్య ఓటర్లను కూడా కాలనీ లలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాం అంటూ అన్నీ మా పార్టీ అధికారంలోకి వస్తే ఒక్క రోజులో పూర్తి" అనే అవాస్తవ హామీలతో మత్తులో ముంచుతున్నారు.పార్టీ గుర్తు కేటాయింపు ఇంకా జరగకముందే ఈ తరహా ప్రచారం కుల పెద్దలతో లోలోపల సమావేశాలు చేస్తూ ఓటర్లలో గందరగోళాన్ని సృష్టిస్తోంది. "ఎవరికి ఓటు వేయాలో, ఏ పార్టీ గుర్తు ఎక్కడ పడుతుందో తెలియడం లేదు. అందరూ ఒకే మాటలు చెబుతున్నారు, కానీ నమ్మాలా వద్దా అర్థం కావడం లేదు" అని ప్రజలు అంటున్నారు. ఇప్పటి నుంచే ఈ తరహా రహస్య సమావేశాలు, ఇంటింటా ప్రలోభాలు ఎన్నికల ప్రక్రియ పారదర్శకతపై ప్రశ్నార్థకంగా నిలుస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఓటర్లు ఎవరి మాటల్లోనూ పడకుండా, అధికారిక గుర్తులు, అభ్యర్థుల జాబితా వెలువడిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని స్థానికంగా సూచిస్తున్నారు.

# మందమర్రిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం




మేకార్తి దినపత్రిక డిసెంబర్ 04

మందమర్రి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి అనంతరం రోడ్డుపై బాటాయించి నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ ఎస్సీ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రోడ్డ మోహన్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ సమాజంపై అనుచిత వ్యాఖ్యలతో దాడి చేయడం తెలంగాణ సమాజం చేసుకున్న దురదృష్టమని ఆలోచన లేని ముఖ్యమంత్రిని ఎన్నుకున్నందుకు సిగ్గుపడుతున్నామని ఒక హిందూ కుటుంబంలో జన్మించి హిందూ దేవుళ్లను అవమానపరిచే విధంగా మాట్లాడడం హిందూ సమాజం పై దాడి చేయడమని వారి మనోభావాలను దెబ్బతీయడం అని అన్నారు కాబట్టి హిందూ దేవుళ్ళ జోలికిపోయి వారి ఆగ్రహానికి గురి కావద్దని హిందూ సమాజంలో తన కుటుంబం కూడా ఒకటని గ్రహించి ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు కాబట్టి తెలంగాణ ప్రజలకు బేషరత్ గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న కాలంలో అనేక హిందూ దేవాలయాలపై దాడి జరిగితే కనీసం స్పందించని ముఖ్యమంత్రి ఎవరి మెప్పు కోసం పనిచేస్తున్నాడో చెప్పాలన్నారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి గారు తన పద్ధతి మార్చుకోకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డివి దీక్షితులు గాదె రాములు దుర్గం సత్యం కొంతం రాజు తుపాకుల శ్రీనివాస్ శనిగారపు శ్రీనివాస్ పారుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది



# ఈసారి అంచనా తప్పదు!

సినీ ప్రయాణాన్ని తాను పరిపూర్ణంగా ఆస్వాదిస్తున్నానని, జయపజయాల గురించి ఆలోచించకుండా నటిగా పరిణితి చెందడంపైనే దృష్టి పెట్టానని చెప్పింది పూజాహెగ్డే. దక్షిణాదిలో అగ్రనాయికగా పేరు తెచ్చుకున్న ఈ భామకు గత కొన్నేళ్లుగా వరుస పరాజయాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో కెరీర్ కమ్‌బ్యాక్ సినిమా కోసం ఎదురుచూస్తున్నది. ప్రస్తుతం ఆమె చేతిలో జననాయగన్, కాంచన -4 వంటి భారీ ప్రాజెక్టులున్నాయి. ఇటీవలే పూజాహెగ్డే పుట్టినరోజుని జరుపుకుంది. ఈ సందర్భంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో కెరీర్‌పై ధీమా వ్యక్తం చేసింది. కెరీర్ ఆరంభంలోనే పరాజయాలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొన్నానని, ఆ తర్వాత వరుస విజయాలతో స్టార్‌డమ్‌ను సంపాదించుకున్నానని చెప్పింది. 'ఒక్కోసారి మనం ఎన్ని ప్రయత్నాలు చేసినా విజయాలు దక్కవు. అయితే ఫెయిల్యూర్స్‌కి నేనెప్పుడూ కుంగిపోను. ప్రస్తుతం చేస్తున్న సినిమాలపై గట్టి నమ్మకంతో ఉన్నాను. ఈసారి మాత్రం నా అంచనాలు తప్పవు. మళ్లీ తిరిగి పూర్వ వైభవాన్ని సాధిస్తానని నమ్మకం ఉంది' అని చెప్పింది.



# ట్రెండ్ సెట్ చెయ్!

సుధీర్‌బాబు, సోనాక్షిసిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకులు. భారతీయ పౌరాణిక ఇతివృత్తాల ఆధారంగా భారీ గ్రాఫిక్ హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నవంబర్ 7న విడుదలకానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ముమ్మురం చేశారు. బుధవారం 'ట్రెండ్ సెట్ చెయ్' అనే గీతాన్ని విడుదల చేశారు. రీన్ అండ్ జైన్ కంపోజ్ చేసిన పాట యూత్‌ఫుల్ ఎనర్జీతో ఆకట్టుకుంది. శ్రీమణి తెలుగు, ఇంగ్లీష్ కలబోతగా ట్రెండీగా పాటను రాశారు. జితేందర్, రాజీవ్ రాజ్ ఆలపించారు. పబ్‌సెట్‌లో తెరకెక్కించిన ఈ పాట యూత్‌ని ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. దుష్టశక్తికి, దైవత్వానికి మధ్య జరిగిన పోరాటం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, ఇందులో హీరో సుధీర్‌బాబు లోకరక్షకుడి పాత్రలో కనిపిస్తాడని దర్శకుడు తెలిపారు. జీ స్టూడియోస్, ఎస్‌కే ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు నిర్మిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది.



# కాంబినేషన్ సెట్?


హీరో విజయ్ దేవరకొండ-డైరెక్టర్ విక్రమ్ కె. కుమార్ కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందనుందా? అంటే అవుననే వార్తలు వినిపిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. తనకు 'టాక్సీవాలా' (2018) వంటి హిట్ మూవీ అందించిన దర్శకుడు రాహుల్ సంకృత్యాన్‌తో రెండో సినిమా చేస్తున్నారు విజయ్. మరోవైపు 'రాజావారు రాణిగారు' చిత్రదర్శకుడు రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఈ రెండు చిత్రాల తర్వాత డైరెక్టర్ విక్రమ్ కె. కుమార్‌తో విజయ్ దేవరకొండ ఓ సినిమా చేయనున్నారని టాక్. 'ఇష్క్, మనం, హలో, నానీస్ గ్యాంగ్‌లీడర్' వంటి పలు చిత్రాలను తెరకెక్కించి, తెలుగు ప్రేక్షకుల్లో తనకంటూ ఓ గుర్తింపు సొంతం చేసుకున్నారు విక్రమ్ కె. కుమార్. ఇక ఆ మధ్యలో నితిన్ హీరోగా ఓ సినిమా తెరకెక్కిస్తారనే వార్తలు వచ్చినప్పటికీ ఎలాంటి ప్రకటన లేదు. అయితే తన తాజా చిత్రాన్ని విజయ్‌తో చేయనున్నారట విక్రమ్. ఇందుకోసం కథ సిద్ధం చేసే పనిలో ఉన్నారట. మరి... ఈ కాంబినేషన్ సెట్ అవుతుందా? వేచి చూడాల్సిందే.

# ముచ్చటగా మూడోసారి!



హీరో రజనీకాంత్, డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్‌లది హిట్ కాంబినేషన్. వీరి కాంబోలో వచ్చిన తొలి చిత్రం 'జైలర్' 2023 ఆగస్టు 10న విడుదలై, బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తాజాగా వీరిద్దరి కలయికలో 'జైలర్ 2' సినిమా రూపొందుతోన్న సంగతి తెలిసిందే. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. 'జైలర్' సూపర్ హిట్ కావడంతో 'జైలర్ 2' సినిమాపై ఇటు ఇండస్ట్రీలో అటు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 2026 జూన్‌లో 'జైలర్ 2' విడుదల కానుంది. ఇదిలా ఉంటే... రజనీకాంత్- నెల్సన్ దిలీప్ కుమార్ కాంబినేషన్ ముచ్చటగా మూడోసారి రిపీట్ కానుందని కోలీవుడ్

# అన్నింటికంటే మనశ్శాంతి ముఖ్యం



హిట్లు, ఫ్లాపులు పట్టించుకోకుండా సినిమాలు చేసుకుంటూ పోతుంటారు బాలీవుడ్ సూపర్‌స్టార్ అక్షయ్‌కుమార్. ఎట్టిపరిస్థితుల్లో ఆయన నుంచి ఏడాదికి రెండుమూడు సినిమాలైతే కచ్చితంగా వస్తుంటాయి. ఆ విధంగా తన అభిమానులకు చేరువగా ఉంటారాయన. రీసెంట్‌గా ఓ సినిమా ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న అక్షయ్ తన సక్సెస్ సీక్రెట్‌ను వివరించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ మాటలు వైరల్‌గా మారియి. 'పని చేయడం మాత్రమే మన చేతిలో ఉంటుంది. ఫలితం మన చేతిలో ఉండదు. ఇది నేను ప్రగాఢంగా నమ్ముతా. నా సినిమాల జయాపజయాల గురించి అస్సలు ఆలోచించను. ఫలితం ఏదైనా పట్టించుకోను. లైఫ్‌లో డబ్బు, ఫేమ్ వీటన్నింటికంటే మించింది మనశ్శాంతి. విజయాన్నీ, డబ్బునీ తలకెక్కించుకుంటే మనశ్శాంతి లోపిస్తుంది. మనసు ప్రశాంతంగా లేనప్పుడు ఎంత సంపాదించినా, ఎన్ని విజయాలను సాధించినా వాటికి అర్థం ఉండదు.' అని చెప్పుకొచ్చారు అక్షయ్‌కుమార్.




# పిరికిపందల్లారా!.. చిన్న పిల్లాడు.. వదిలేయండిరా!: టీమిండియా స్టార్ ఫైర్

డిజిటల్ యుగంలో ఎవరు.. ఎప్పుడు.. ఎవరికి.. ఎందుకు టార్గెట్ అవుతారో తెలియదు. పనీపాటాలేని 'కీ-బోర్డు' యోధులు తమకు నచ్చని వారిపై విద్వేష విషం చిమ్మేందుకు సోషల్ మీడియా అనే ఆయుధాన్ని విచ్చలవిడిగా వాడతారు. అలాంటి వారికి ఇప్పుడు ఓ పదేళ్ల పిల్లాడు లక్ష్యంగా మారాడు. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ 'కౌన్ బనేగా కరోడ్‌పతి అనే షో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేబీసీ 17 సీజన్‌లో ఇషిత్ భట్ అనే ఐదో తరగతి చదివే పిల్లాడు హాజరయ్యాడు. గుజరాత్‌లోని గాంధీనగర్ అతడి స్వస్థలం.

### నాకు నిబంధలన్నీ తెలుసు

ఇక షోలో భాగంగా ఇషిత్‌తో హెూస్ట్ బిగ్ బీ అమితాబ్ ముచ్చటిస్తున్న సమయంలో.. "నాకు నిబంధలన్నీ తెలుసు. కాబట్టి ఇప్పుడు వాటిపై నాకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేయకండి. అరె బాబా నాకు ఆప్షన్స్ ఇవ్వండి. సర్.. ఈ జవాబును ఒకటి కాదు.. నాలుగుసార్లు లాక్ చేసుకోండి" అంటూ కాస్త అతిగా మాట్లాడుతూ.. అత్యుత్సాహం ప్రదర్శించాడు.

### బుద్ధిలేని పిల్లాడు అంటూ ట్రోల్స్

ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఇషిత్ భట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. "బుద్ధిలేని పిల్లాడు.. తల్లిదండ్రులు అతడి కనీస గౌరవ మర్యాద ఇవ్వడం నేర్పలేదు. బిగ్ బీ వంటి మెగాస్టార్‌తోనే ఇలా మాట్లాడతాడా?" అంటూ ట్రోల్ చేస్తున్నారు నెటిజన్లు. అదే సమయంలో అమితాబ్ బచ్చన్ ఈ పరిణామాన్ని చక్కగా హాండిల్ చేశారనే ప్రశంసలూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇషిత్ భట్‌ను ట్రోల్ చేస్తున్న వారిని ఉద్దేశించి టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు.

### పిరికిపందల్లారా!.. చిన్న పిల్లాడు.. వదిలేయండిరా!

"ఏమాత్రం సెన్స్ లేకుండా.. పిరికిపందలంతా తమ నోరుపారేసుకోవడానికి సోషల్ మీడియా ఎలా వేదిక అవుతుందో తెలిపే మరొక ఉదాహరణ ఇది. అతడు చిన్నపిల్లాడు!! తనని ఎదగనివ్వండి!!.. చిన్న పిల్లోడినే సహించలేని ఈ సమాజం.. ఎంతో మంది మూరు?లకు మాత్రం బ్రహ్మరథం పడుతుంది. ఈ పిల్లాడిని ట్రోల్ చేస్తున్నవారిని సహిస్తుంది" అంటూ 'ఎక్స్' వేదికగా వరుణ్ చక్రవర్తి ట్రోల్స్‌కు దిమ్మతిరిగేలా కౌంటర్ ఇచ్చాడు. కాగా సెలబ్రిటీలు ముఖ్యంగా క్రికెటర్లు కూడా సోషల్ మీడియాకు ఈజీ టార్గెట్ అన్న విషయం తెలిసిందే. సరిగ్గా ఆడకపోతే గనుక వారిపై మీమ్స్ వేస్తూ.. ట్రోల్స్ చేసేవాళ్లకు కొదవలేదు. ఈ నేపథ్యంలోనే వరుణ్ చక్రవర్తి..

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com